ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :6	హైదరాబాద్	బుధవారం	నవంబర్ 4 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.



రిజిస్ట్రేషన్లలో అక్రమ వసూళ్లు ప్రతి పనికి ఓ రేటు పిక్స్ ....

యం జే మార్కెట్ హైదరాబాద్ 01 జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

అవినీతి మత్తులో హమీల రిజిస్ట్రార్ మరియు వివాహముల ఫార్ముల సొసైటీల జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం హైదరాబాద్ రిజిస్ట్రేషన్లలో అక్రమ వసూళ్లు.. ప్రతి పనికి ఒక రేట్ పిక్స్...టి జీ హెచ్ బి కాంప్లెక్స్ యం జె మార్కెట్ హైదరాబాద్ 01 కేంద్రంలోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.?ఫైళ్లను బట్టి అదనపు వసూళ్లు జరుగుతున్నాయన్న వాదనలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి !స్థానికుల ప్రకారం, సాధారణ రిజిస్ట్రేషన్లతో పాటు వివాదాస్పద భూముల వ్యవహారాల్లో మరింత ఖర్చు అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఈ ఆరోపణలపై అధికారుల స్పందన స్పష్టంగా తెలియాల్సి ఉంది.?

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం యం జె మార్కెట్ హైదరాబాద్ 01 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాఏజెంట్ తో వెళ్తేనే ఫైల్లు ముందుకు..ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజెంట్ల ప్రమేయం అధికంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.:ఏజెంట్ లేకుండా పని కష్టంగా మారుతోంది" అనే భావన కొంతమంది పౌరుల్లో ఉందని తెలుస్తోంది !అయితే, ఈ విషయంపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉంది. ప్రజా సేవా కేంద్రాల్లో పారదర్శకత మరింత బలోపేతం కావాలని పలువురు కోరుతున్నారు.




ఆన్‌లైన్ వ్యవస్థ అమలైన....
అవినీతి తగ్గట్లే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, ప్రాక్టికల్ అమలులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి ?ఈ లోపాలను సరిదిద్దితే ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అధికారులు మొద్దు నిద్ర విడి సమస్యలను పరిష్కరించాలి..

ఇప్పటికైనా హైదరాబాద్ జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర విడి రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించాలని కార్యాలయ పరిసరాల్లో పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయాలని అవసరమైతే విచారణ చేపట్టాలనిప్రజలు కోరుతున్నారు ;ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా నిలవాలనే ఆశతో, ఆరోపణలపై స్పష్టత రావాలని యం జె మార్కెట్ హైదరాబాద్ 01 ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ దాడులు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసిన తీరుమరని ప్రభుత్వం అధికారులు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :6	హైదరాబాద్	బుధవారం	నవంబర్ 4 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

నిరసనలతో వ్యాపారాలకు భారీ నష్టం!

- పండుగ వేళ ఆందోళనలపై సుప్రీంకోర్టు కీలక విచారణ
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం
- నిరసన హక్కుతో పాటు ప్రజా ప్రయోజనాలకూ ప్రాధాన్యం
- రూ.12 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం



న్యూఢిల్లీ, నవంబర్ 3 (మనప్రజాప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో నిరసన కార్యక్రమాల కారణంగా వ్యాపారులు ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్ మాల్యా బాగ్చి, జేవీ మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కీలకమైనప్పటికీ, దాని ప్రభావం సామాన్య ప్రజల జీవనంపై, వ్యాపార కార్యకలాపాలపై పడకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందనే అంశం ఈ విచారణలో ప్రాధాన్యం సంతరించుకుంది. నిరసనల కారణంగా వాణిజ్య ప్రాంతాల్లో సాధారణ కార్యకలాపాలు నిలిచిపోతుండటంతో వ్యాపార వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ పలువురు పిటిషనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మరోవైపు పండుగల సమయంలో నిరసన కార్యక్రమాలపై తగిన ఆంక్షలు విధించాలని కోరుతూ కిరాణా వ్యాపారుల కమిటీ కూడా పిటిషన్ దాఖలు చేసింది. పండుగల సమయంలోనే వ్యాపారులకు అత్యధికంగా అమ్మకాలు జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి సమయంలో నిరసనల వల్ల దుకాణాలు మూతపడితే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని వ్యాపార సంఘాలు పేర్కొంటున్నాయి. ఈ పిటిషన్లన్నింటినీ పరిశీలించిన ధర్మాసనం సంబంధిత పక్షాల వాదనలు విన్నది.వ్యాపారుల తరఫున సీనియర్ 2

ఖాకీలో మాతృత్వం.. పసిబిడ్డకు అండగా!

- విధి నిర్వహణలో మానవీయత చాటిన మహిళా కానిస్టేబుల్
- విచారణకు వచ్చిన బాధితురాలికి ఊరట
- చంటి బిడ్డను చేతుల్లోకి తీసుకుని ఓలనాపాలన
- దీపపై న్యాయవాదులు, పోలీసు సిబ్బంది ప్రశంసలు



హైద్రాబాద్, నవంబర్ 3 (మనప్రజాప్రతినిధి): పోలీసులంటే కేవలం శాంతిభద్రతలను పరిరక్షించడం, నేరాలను అరికట్టడం, చట్టాన్ని అమలు చేయడమే కాదు.. అవసరమైన సమయంలో ఆపన్నులకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకోవడం కూడా వారి బాధ్యతేనని నిరూపించారు ఓ మహిళా కానిస్టేబుల్. విధి నిర్వహణలో బాధ్యతతో పాటు మాతృత్వపు మమకారాన్ని ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో మహిళా కోర్టు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీప చూపిన ఆప్యాయత

జీహెచ్ఎంసీ అధికారిపై ఏసీబీ కొరడా!



- ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో సోదాలు
- అసిస్టెంట్ డైరెక్టర్ యాదగిరి రావు నివాసంలో తనిఖీలు
- హైదరాబాద్, సూర్యాపేటలో ఏకకాలంలో దర్యాప్తు
- ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై అధికారుల ఆరా

హైదరాబాద్, నవంబర్ 3 (మనప్రజాప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న యాదగిరి రావు నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం తెల్లవారుజాము నుంచే సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళికతో పలు బృందాలుగా విడిపోయి ఒకేసారి వివిధ ప్రాంతాల్లో తనిఖీలు ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న వ్యక్తి ఆదాయ వనరులకు, ఆయన కూడబెట్టిన ఆస్తులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించడమే ఈ దర్యాప్తు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ హైకోర్టు కాలనీలో ఉన్న యాదగిరి రావు నివాసంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇంట్లోని పలు గదులు, కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన దస్తావేజులను పరిశీలించారు. అదే సమయంలో సూర్యాపేటలో ఉన్న ఆయన నివాసంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఏకకాలంలో సోదాలు చేపట్టారు. తెల్లవారుజామునే రంగంలోకి దిగిన అధికారులు ఎక్కడికక్కడ తనిఖీలు కొనసాగిస్తూ కీలక ఆధారాల సేకరణపై దృష్టి సారించారు. ఒక ప్రాంతంలో మాత్రమే కాకుండా 2

పాయకరావుపేట అభివృద్ధే నా లక్ష్యం!

- కూటమి అభ్యర్థుల విజయమే ధ్యేయం
- గతంలో నిలిచిపోయిన పనులకు ఇప్పుడు శ్రీకారం
- యువతకు ఉద్యోగాలు.. మహిళలకు ఉపాధి అవకాశాలు
- ప్రజల ఆశీర్వాదమే తన బలమన్న హోంమంత్రి అనిత



మూడు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి!

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ
- హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో తీవ్ర వర్షాభావం
- ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం
- రైతులు, ప్రజలను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి

హైదరాబాద్, నవంబర్ 3 (మనప్రజాప్రతినిధి): సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాసి విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట



విమానాశ్రయ భద్రతపై బీఎస్ఎఫ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ


- ఢిల్లీ శిక్షణ కేంద్రంలో కార్యక్రమం
- భద్రతా విధానాలపై అవగాహన కల్పించిన సీఐఎస్ఎఫ్
- పరికరాల వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ
- భద్రతా విభాగాల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం



న్యూఢిల్లీ, నవంబర్ 3 (మనప్రజాప్రతినిధి): విమానాశ్రయాల భద్రతా విధానాలు, కార్యాచరణ పద్ధతులపై నరిహద్దు భద్రతా దళం అధికారులు, సిబ్బందికి కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఢిల్లీలోని విమానాశ్రయ భద్రతా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఒక రోజు పాటు కొనసాగింది. విమానాశ్రయాల్లో భద్రతా బాధ్యతలు నిర్వహించే సమయంలో అనుసరించాల్సిన విధానాలు, తనిఖీల పద్ధతులు, భద్రతా ప్రమాణాలపై బీఎస్ఎఫ్ సిబ్బందికి అవగాహన కల్పించడమే

నిరసనలతో వ్యాపారాలకు భారీ నష్టం!


మెదటి పేజీ తరువాయి



న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ నిరసనల కారణంగా ఢిల్లీలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కన్నాట్ ప్లేస్ వంటి కీలక వ్యాపార కేంద్రాల్లో ఆందోళనల కారణంగా దుకాణాలు మూసివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అంచనా ప్రకారం ఈ పరిణామాల వల్ల సుమారు రూ. 10 వేల కోట్ల నుంచి రూ. 12 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పండుగల సమయంలో వ్యాపారులు పెట్టుబడులు పెట్టి సరుకులు సిద్ధం చేసుకుంటారని, వినియోగదారులు దుకాణాలకు రాలేని పరిస్థితి ఏర్పడితే వ్యాపారులతో పాటు అక్కడ పనిచేసే ఉద్యోగులు, చిన్న వ్యాపారులు కూడా నష్టపోతారని వాదించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, దాని పేరుతో ఇతరుల హక్కులకు భంగం కలిగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ప్రజల రాకపోకలు, వాణిజ్య కార్యకలాపాలు, సాధారణ జనజీవనానికి ఆటంకం కలగకుండా నిరసన హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. నిరసన తెలిపే ప్రదేశాన్ని ఎవరూ నిరవధికంగా ఆక్రమించుకుని ఉండలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఒకవైపు ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షిస్తూనే మరోవైపు వ్యాపారులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కూడా కాపాడాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత పాటించేందుకు తగిన మార్గదర్శకాలు అవసరమనే అభిప్రాయం విచారణలో వ్యక్తమైంది. ఈ కేసులో అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ధర్మాసనం, నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను కూడా కేసులో ప్రతివాదులుగా చేర్చాలని పిటిషనర్లను ఆదేశించింది. నిరసనల నిర్వహణ, పోలీసుల చర్యలు, వ్యాపార సంస్థలకు కలుగుతున్న నష్టాలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలపై సంబంధిత పక్షాల వాదనలు తెలుసుకున్న తర్వాతే తగిన నిర్ణయం తీసుకోవాలని భావించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో నిరసన హక్కు, ప్రజా సౌకర్యాలు, వ్యాపారుల ప్రయోజనాల మధ్య ఎలాంటి సమతుల్యత ఏర్పడుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

ఖాకీలో మాతృత్వం.. పసిబిడ్డకు అండగా!

మెదటి పేజీ తరువాయి



ఇప్పుడు అందరి మనసులను గెలుచుకుంటోంది. ఖాకీ దుస్తుల వెనుక ఉన్న సున్నితమైన హృదయాన్ని ఆమె తన చర్యతో చాటిచెప్పారు. ఎల్‌బీనగర్‌లోని ప్రత్యేక పోక్సో న్యాయస్థానానికి ఓ బాధితురాలు తన చంటి బిడ్డతో కలిసి విచారణ నిమిత్తం హాజరయ్యారు. న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో బిడ్డను చూసుకోవడం ఆమెకు ఇబ్బందిగా మారింది. ఒకవైపు న్యాయపరమైన ప్రక్రియలో పాల్గొనాల్సిన పరిస్థితి, మరోవైపు పసికందు ఆలనాపాలన చూసుకోవాల్సిన బాధ్యతతో ఆమె ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తల్లి పడుతున్న కష్టాన్ని గమనించిన మహిళా కోర్టు కానిస్టేబుల్ దీప వెంటనే స్పందించారు. బాధితురాలికి సహాయం చేయాలనే ఉద్దేశంతో పసికందును తన చేతుల్లోకి తీసుకున్నారు. విచారణ పూర్తయ్యే వరకు ఆ చిన్నారిని ఎంతో ఆప్యాయంగా చూసుకుంటూ తల్లిలా ఆలనాపాలన చేశారు. పసికందుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ బాధితురాలు ప్రశాంతంగా విచారణకు హాజరయ్యేలా సహకరించారు. సాధారణంగా విధి నిర్వహణలో భాగంగా న్యాయస్థానానికి వచ్చే బాధితులకు భద్రత కల్పించడం, అవసరమైన సహాయం అందించడం పోలీసుల బాధ్యత. అయితే దీప మాత్రం తన బాధ్యతను మించి మానవీయ కోణంలో ఆలోచించి వ్యవహరించారు. ఓ మహిళ ఎదుర్కొంటున్న ఇబ్బందిని అర్థం చేసుకుని తక్షణమే స్పందించడం ఆమె సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. పోలీసు ఉద్యోగంలో సమయపాలన, క్రమశిక్షణ, విధి నిర్వహణ ఎంత ముఖ్యమో మానవత్వం కూడా అంతే ముఖ్యమని దీప తన చర్యతో చాటిచెప్పారు. ముఖ్యంగా న్యాయస్థానాలకు వచ్చే బాధితులు ఇప్పటికే ఎన్నో మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. అలాంటి సమయంలో వారికి చిన్నపాటి సహాయం అందినా ఎంతో ఊరట కలుగుతుంది. బాధితురాలి పరిస్థితిని గుర్తించి పసిబిడ్డ బాధ్యతను స్వీకరించడం ద్వారా దీప ఆ తల్లికి విలువైన సహకారం అందించారు. పోలీసుల పట్ల ప్రజల్లో విశ్వాసం పెంచే ఇలాంటి చర్యలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీప చూపిన మాతృత్వం, మానవీయతకు ఎల్‌బీనగర్ ప్రత్యేక పోక్సో న్యాయస్థానంలోని న్యాయవాదులు, పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో కఠినంగా కనిపించే ఖాకీ దుస్తుల వెనుక ఆప్యాయత, ఆదరణ, సేవాభావం కూడా ఉంటాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ప్రజల రక్షణతో పాటు బాధితులకు అండగా నిలవడంలో పోలీసులు చూపే చొరవ ఎంతో కీలకమని ఈ సంఘటన గుర్తుచేస్తోంది. దీప చేసిన చిన్న సహాయం ఒక తల్లికి పెద్ద ఊరటనివ్వడమే కాకుండా పోలీసు శాఖలోని మానవీయ విలువలకు చక్కని ఉదాహరణగా నిలిచింది.

మూడు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి!

మెదటి పేజీ తరువాయి



మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వ్యవసాయ రంగంపై వర్షాభావ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని, రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు కూడా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న ఈ మూడు మండలాల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో సాగు పరిస్థితులు ఆందోళనకరంగా మారాయని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే పంటల సాగుపై ప్రతికూల ప్రభావం పడిందని, రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు వర్షాభావం తీవ్ర సమస్యగా మారిందని వివరించారు. పంటలకు అవసరమైన నీరు అందకపోవడంతో పాటు భూగర్భ జలాల లభ్యత తగ్గితే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని మొత్తం ఏడు మండలాల్లో ఇప్పటికే రెండు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగిలిన మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో నెలకొన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కరువు మండలాల జాబితాలో చేర్చాలని కోరారు. వర్షపాతం, పంటల పరిస్థితి, సాగునీటి లభ్యత, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రాతిపదికగా తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తమ ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆయా మండలాలు, గ్రామాల ప్రజలు కూడా ముందుకు వస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ప్రజలు, రైతులు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని వెల్లడించారు. కరువు పరిస్థితుల తీవ్రతను ప్రభుత్వం గుర్తించి తగిన సహాయక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. కరువు మండలాలుగా గుర్తింపు లభిస్తే ప్రభుత్వ పరంగా అందించే సహాయ చర్యలు, రైతులకు అవసరమైన ఉపశమన కార్యక్రమాలు అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రిని కోరారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడంతో పాటు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, పంటల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ విజ్ఞప్తిపై స్పందించి మూడు మండలాలకు కరువు మండలాల గుర్తింపు కల్పిస్తారా? రైతులకు ఎలాంటి ఉపశమన చర్యలు ప్రకటిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

జీహెచ్ఎంసీ అధికారిపై ఏసీబీ కొరడా!

మెదటి పేజీ తరువాయి



పలు చోట్ల తనిఖీలు నిర్వహించడం ఈ వ్యవహారంపై ఏసీబీ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు స్పష్టం చేస్తోంది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. యాదగిరి రావుకు సంబంధించిన స్థిర, చరాస్తుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఇళ్లు, స్థలాలు, భూములు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్నారు. అలాగే బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర ఆదాయ మార్గాలకు సంబంధించిన వివరాలను కూడా ఆరా తీస్తున్నారు. ఆయన ఉద్యోగంలో చేరినప్పటి నుంచి పొందిన వేతనాలు, ఇతర చట్టబద్ధమైన ఆదాయ వనరులు, వాటితో పోలిస్తే ప్రస్తుతం ఉన్న ఆస్తుల విలువ ఎంత అనే అంశాలపై అధికారులు లెక్కలు వేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా యాదగిరి రావు పేరుతో పాటు కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తుల వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. స్థిరాస్తుల కొనుగోళ్లు, విక్రయాలు, ఆర్థిక పెట్టుబడులు, ఇతర లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. సోదాల్లో లభించే పత్రాలు, ఇతర వివరాల ఆధారంగా ఆస్తుల మొత్తం విలువను అంచనా వేయనున్నారు. ఆదాయ వనరులకు మించి ఆస్తులు ఉన్నాయా? ఉంటే వాటి విలువ ఎంత? వాటి వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలు ఏమిటి? అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన ఈ సోదాలు హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ కొనసాగుతుండటంతో మున్సిపల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తనిఖీలు పూర్తయిన అనంతరం అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాలు, గుర్తించిన ఆస్తుల వివరాలను విశ్లేషించనున్నారు. అవసరమైన ఆధారాలు లభిస్తే తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే సోదాల్లో ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ, స్వాధీనం చేసుకున్న నగదు, పత్రాలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

పాయకరావుపేట అభివృద్ధే నా లక్ష్యం!

మెదటి పేజీ తరువాయి



పాయకరావుపేట, నవంబర్ 3 (మనప్రజాప్రతినిధి): పాయకరావుపేట పట్టణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదమే తనకు కొండంత బలమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పాయకరావుపేట పట్టణంలోని రెండో విభాగంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలంటే ప్రజల సహకారం అవసరమని ఆమె తెలిపారు. గతంలో పూర్తికాని, ప్రారంభానికి నోచుకోని పలు అభివృద్ధి పనులను ఇప్పుడు ఆచరణలోకి తీసుకొచ్చామని అనిత వివరించారు. పాయకరావుపేటలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ రహదారుల అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పట్టణంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని హోంమంత్రి తెలిపారు. యువతకు తగిన అవకాశాలు లభిస్తే కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతోపాటు ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన ఉపాధి అవకాశాలను విస్తరించడమే తమ మరో ముఖ్యమైన లక్ష్యమని అనిత అన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు అండగా నిలవడంతోపాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. రహదారులు, మౌలిక వసతులు, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి వంటి అంశాలన్నింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పాయకరావుపేట మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న స్పందన తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని, పాయకరావుపేట ప్రగతి కోసం కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

విమానాశ్రయ భద్రతపై బీఎస్ఎఫ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

మెదటి పేజీ తరువాయి



ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. శిక్షణలో ప్రవేశ నియంత్రణ నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. విమానాశ్రయాల్లోకి ప్రవేశించే ప్రయాణికులు, సందర్శకులు, సిబ్బంది, వాహనాల తనిఖీల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుమతుల పరిశీలన, భద్రతా తనిఖీల నిర్వహణపై వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులను గుర్తించే విధానాలతోపాటు భద్రతా వ్యవస్థలో అప్రమత్తత ఎంత ముఖ్యమో శిక్షకులు తెలియజేశారు. విమానాశ్రయాల్లో వినియోగించే వివిధ భద్రతా పరికరాల పనితీరును కూడా శిక్షణలో వివరించారు. ఎక్స్-బిస్, చేతితో పట్టుకునే లోహ గుర్తింపు పరికరాలు, ద్వారాల వద్ద ఏర్పాటు చేసే లోహ గుర్తింపు యంత్రాలు, పేలుడు పదార్థాల ఆనవాళ్లను గుర్తించే పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి పరికరం ఎలా పనిచేస్తుంది, తనిఖీల సమయంలో వాటిని ఏ విధంగా ఉపయోగించాలి, అనుమానాస్పద సంకేతాలు కనిపించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో తరగతి గది బోధనతోపాటు పరికరాల పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శిక్షణ సంస్థ బోధకుల ఆధ్వర్యంలో ప్రత్యక్ష అభ్యాసం చేపట్టారు. పరికరాలను స్వయంగా ఉపయోగించే అవకాశం కల్పించడంతో సిబ్బందికి వాటి పనితీరుపై ఆచరణాత్మక అవగాహన లభించింది. విధుల్లో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తనిఖీల నిర్వహణ, పరికరాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భద్రతా రంగంలో పనిచేసే వివిధ దళాల మధ్య నైపుణ్యాల మార్పిడి, పరస్పర సహకారం, సమన్వయాన్ని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం వెల్లడించింది. సిబ్బంది వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొంది. దేశ భద్రతకు సంబంధించిన బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు వివిధ భద్రతా విభాగాల మధ్య సమన్వయం అవసరమని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం చాతకొండ 6వ బెటాలియన్‌లో మెన్ బ్యారెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చాతకొండలోని 6వ బెటాలియన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ పుష్పగుచ్ఛం అందించి ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.సిబ్బంది సంక్షేమం, సౌకర్యాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించనున్న మెన్ బ్యారెక్స్ నిర్మాణానికి ఎస్పీ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బందికి కల్పిస్తున్న వసతులు, చేపట్టనున్న నూతన నిర్మాణాల గురించి కమాండెంట్‌తో చర్చించారు. సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా పోలీసు శాఖ పనితీరును మరింత బలోపేతం చేయవచ్చని జిల్లా ఎస్పీ



తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాండెంట్ పి.సి.వి. రమణ, అదనపు కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్లు ఎ.వి. రమణయ్య, రామకృష్ణ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు జె. లెనిన్ బాబు, సి.హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, జి.వి. రామారావు, బి. జానయ్య, బెటాలియన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ రోడ్డు తవ్వకాలపై చర్యలు తీసుకోండి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా రోడ్ల తవ్వకాలు చేపపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని,రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధికారులను కోరారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీటి సరఫరా పైపులైన్ల పేరుతో చేర్యాల అంగడి బజార్ చౌరస్తా నుండి పెద్దమ్మ గడ్డ వరకు అధిక సంఖ్యలో రోడ్ల తవ్వకాలు జరపడంతో బీటీ పూర్తిగా ధ్వంసమై అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆకునూరు వరకు కొన్నిచోట్ల తవ్వకాలు జరిపి నిర్లక్ష్యంగా వదిలేశారని అన్నారు. ఈ ప్రాంతం మీదుగా వందలాది మంది ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేస్తుంటారని,ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతూ కొంతమందికి రోడ్డు ప్రమాదం జరిగి గాయలపాలైన సంఘటనలు ఉన్నాయని అన్నారు.ఆర్ అండ్ బీ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే అక్రమంగా రోడ్డు తవ్వకాలు చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.వారి వెంట సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,మండల కోశాధికారి నంగి కనకయ్య,మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్, పోషబోయిన పరమ శేఖర్ ఉన్నారు.



సూర్యప్రభ వాహనంపై శ్రీకృష్ణ అలంకరణలో దర్శనమిచ్చిన వాడపల్లి వెంకన్న

ఆత్రేయపురం, మనప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక,నవంబర్ 3:కోనసీమ తిరువాడపల్లిమల, ఏడువారాల ఎంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరో రోజు మంగళవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఆశ్వయుజ బహుళ నవమి సందర్భంగా స్వామివారికి విశేష పూజలు, హోమాలు, ప్రత్యేక వాహన సేవలను ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉదయం 9.15 గంటలకు విష్వక్సేన పూజతో ప్రారంభమైన వైదిక కార్యక్రమాల్లో పుణ్యాహవచనం, సప్తకలశారాధన, మహాస్నపనం, వసంతోత్సవం, అష్టదళ పాదపద్మారాధన, ప్రధాన హోమాలు, దిగ్దేవతా బలిహరణం నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఉదయం 10.30 గంటలకు శ్రీకృష్ణ అలంకరణలో ముస్తాబైన శ్రీ వేంకటేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై కొలువుదీరి భక్తులకు కనువిందు చేశారు. సూర్యప్రభ వాహనంపై స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.సాయంత్రం 5.30 గంటలకు స్వస్తి వాచనం, ప్రధాన హోమాలు, హనుమత్ మూలమంత్ర హవనం, దిగ్దేవతా బలిహరణం, అష్టోత్తర శత కలశారాధన, పంచశయ్యాధివాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి 6.55 గంటలకు జరిగిన మోహిని అలంకరణ స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు . బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది





సమాజం తో స్వేచ్ఛగా పరుగులు తీయాలి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సమాజంతో స్వేచ్ఛగా పరుగులు తీయాలని అందుకు వాహనాలు ఎంతో అవసరమని ఆ వాహనాలు ఈరోజు రావడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని చేర్యాల మండల వికలాంగులు పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట,గుర్జకుంట గ్రామాలకు చెందిన ఇద్దరు వికలాంగులకు సామాజిక సేవకులు చుంచనకోట గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్, ఎన్ పి ఆర్ డి.చేర్యాల డివిజన్ అధ్యక్షుడు తుమ్మలపల్లి అనిల్,ఉపాధ్యక్షుడు తాండ్ర సత్తయ్య లు కలిసి దగ్గరుండి ఎన్జీవోఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఆలింకో బ్యాటరీ ట్రై సైకిళ్లను మంగళవారం హైదరాబాద్ లో అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు పేద వికలాంగులు కర్రె రేణుక,గొల్లపల్లి వెంకటేశ్వర్లకు,వాహనాలు అందించడంతో వారికి అన్ని విధాలుగా ఉపయోగపడి వారు స్వేచ్ఛగా తిరగడం, వారి పనులు వారు చేసుకోవడంలో ఎంతో ఉపయోగపడుతుంద ని అన్నారు.అనంతరం వాహనాలు పొందిన వికలాంగులు సర్పంచ్ శ్రీనివాస్ కు అలాగే తుమ్మలపల్లి అనిల్,తాండ్ర సత్తయ్య కు ధన్యవాదములు తెలిపారు.



అనారోగ్యంతో యువకుడి మృతి.. ఎమ్మెల్యే పల్లా సంతాపం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.జనగామ పట్టణంలోని ఇరవై ఐదవ వార్డుకు చెందిన అలేటి నరేందర్ కుమారుడు వరుణ్ కళ్యాణ్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మృతుడి నివాసానికి చేరుకుని వరుణ్ కళ్యాణ్ మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



మురసు తుఫాన్ ఎఫెక్ట్... సూర్యాపేట జిల్లాకు భారీ వర్ష సూచన

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేట మురసు తుఫాన్ ప్రభావంతో రాబోయే కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్లలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అధికారుల సూచనలను అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజు, డిపిఓ యాదగిరి, డిఎస్ఓ మోహనబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



డంపింగ్ యార్డు ఎత్తివేతకై పోరాడు తామన్న అఖిలపక్షం ప్రణాళికను స్వాగతిస్తున్నాం...

ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి(జేఏసి)నాగారం ఎంవైఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో జరిగిన అఖిలపక్ష సమావేశాన్ని, అందులో ప్రకటించిన కార్యాచరణ ప్రణాళికను జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి స్వాగతిస్తోందని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ ప్రకటించారు. అదే సమయంలో దాని కార్యాచరణ పట్ల వారం తర్వాత తాము ఏర్పాటు చేసే సమావేశంలో తమ జేఏసి నిర్ణయాలను వెళ్ళడిస్తామన్నారు.దాన్ని30 రోజులకు కదించేలా చేయాలనే ఆలోచన చేయాలని సూచించారు.27 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యపై అధికార పార్టీ చొరవ తీసుకుని అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయడం రాజకీయంగా కాకుండా,ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, ఆర్థిక, శారీరక, మానసిక ఇబ్బందుల నుండి చూడాలని అన్నారు.ఈ సందర్భంగా ఈసమావేశంలో 12 డిమాండ్లతో కూడిన తమ వైఖరి పత్రాన్ని అఖిలపక్షానికి అందజేశామన్నారు.రాజకీయాలకు అతీతంగా, ప్రజల ప్రాణాల కోణంలో ఈ డిమాండ్లను పరిగ ణించాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నా రు.డంపింగ్ యార్డును ఆధునీకరణ పేరుతో అక్కడే కొనసాగించ కుండా, శాశ్వత ఎత్తి వేతకు అసెంబ్లీలో ప్రకటన చేసి, జీఓను విడుదల చేయాలనీ,లక్షల టన్నుల లెగసీ చెత్తను 12 నెలల్లో బయో-మైనింగ్ చేసి, ఆ స్థలాన్ని బయో- డైవర్సిటీ పార్క్ గా మార్చాలని,15 కి.మీ పరిధిలోని ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు, రూ. 20 లక్షల ఉచిత ఇన్సూ రెన్స్ ప్రకటించాలని, బాధితులకు ఆస్తి పన్ను మాఫీ, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, మోడల్ స్కూల్స్ కల్పించాలి.3000 మంది వేస్ట్ వారియర్స్ కు జీహెచ్ఎంసీ, హైదరాబాద్ మట్రో పాలిటన్ వాటర్ సప్లైలో ఉద్యోగ అవకాశాలు, డబుల్ బెడ్ రూమ్స్ ఏర్పాటు చేయాలని లేదా రూ. 50 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రా న్ని సమర్పించడం జరిగిందని అన్నారు.109 రోజుల ప్రణాళి క కేవలం ప్రకటనగా మిగిలిపోకుండా, శాశ్వత పరిష్కార దిశగా అడుగు పడా లని, ఇందుకోసం జవహర్ నగర్ జేఏసి సంపూర్ణంగా సహక రిస్తుందని చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ తెలి పారు.అఖిలపక్షం ప్రకటించి న వారం రోజుల గడువులోగా అందరి భాగస్వామ్యంతో కూడిన శాశ్వత అఖిలపక్ష సాధన కమిటీని ఏర్పాటు చేసి, నెలకు ఒకసారి కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష జరిపి, డంపింగ్ యార్డు శాశ్వత ఎత్తివేత దిశగా ప్రభుత్వం వేకవంతంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.జేఏసి కో కన్వీనర్స్ టిఆర్ఎస్ మేక లలిత యాదవ్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గడ్డం సదానందం, సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మహ్మద్ పాషామియా, బహుజన రక్షణ సమితి మహ్మద్ జావేద్, టియుసిఐ వి.ప్రవీణ్, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపే సునీత, ఏ.ఐ.టి.యు.సి. అంబాల ఎల్లయ్య, సిఐటియు నర్సింహులు, శ్రావణ్ కుమార్ తదితరులు అఖిలపక్షం సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.



మేడి అఖిల్ హత్య కేసులో మరో ముగ్గురు నిందితుల అరెస్ట్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎస్పీ కార్యాలయంముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలింపు మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో పోలీసులు మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్న లక్ష్మీదేవిపల్లి పోలీసులు, ఈ హత్య కేసులో ప్రమేయం ఉన్న ఎదురుగడ్డ గ్రామానికి చెందిన సురేష్, పవన్, వినోద్‌లను అరెస్ట్ చేశారు.అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపరిచి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మేడి అఖిల్ హత్య కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, దర్యాప్తులో భాగంగా మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి నిందితుల పాత్ర, ఇతర సంబంధిత అంశాలపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా సమస్య పరిష్కారమే లక్ష్యం...

పార్టీలకతీతంగా ఐక్య పోరాటం చేయాలి తోటకూర వజ్రేష్ యాదవ్

ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి 108 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రతిపాదన..జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసన, పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించడమే లక్ష్యంగా మంగళవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నాగారంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, వేలాది మంది ప్రజల జీవనానికి, ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన ప్రజా సమస్య అని పేర్కొన్నారు.ఈ సమస్య పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు.డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఐక్యంగా పోరాటం చేయాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం 108 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దశలవారీగా పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతిపాదించారు.అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్థానిక ప్రజలను సమన్వయం చేసుకుంటూ భవిష్యత్ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని చర్చించారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించే దిశగా పార్టీలకతీతంగా ఐక్య పోరాటం కొనసాగించాలని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో,సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ మాస్ లైన్ గడ్డం సదానందం, సిపిఎం పి సత్యం,టీజెఎస్ జిల్లా అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, దమ్మైగూడ జేఏసీ చైర్మన్ శంకర్ నాయక్,జవహర్ నగర్ జేఏసి కన్వీనర్ షేక్ షావలీ ,జేఏసీ నాయకులు సామీ రెడ్డి,సంజీవ రెడ్డి, స్వర్ణ, కేపీ చారీ, తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు మేక లలిత యాదవ్,దమ్మైగూడ డివిజన్ అధ్యక్షులు ముప్పు రామ రావు,జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,చంద్రపురి కాలనీ,డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,కీసర డివిజన్ అధ్యక్షులు స్వప్న విజయ్ రెడ్డి,బి ఆర్ ఎస్ మాజీ చైర్మెన్ ప్రణీత,జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,మాజీ మేయర్ కావ్య,నాగారం మాజీ వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, జవహర్ నగర్ బిఆర్ఎస్ తొలి మేయర్ మేకల కావ్య, జవహర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, దమ్మైగూడ టీడీపీ అధ్యక్షులు కృష్ణ రావు, డీసీసీ సెక్రెటరీ పంగ హరిబాబు,శ్రీకాంత్ రెడ్డి, సదానంద,సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు,యాదగిరి గౌడ్, వెంకట్ రెడ్డి,రమేష్, హరి గౌడ్, శ్రీహరి గౌడ్,జేఏసీ నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. సర్పంచ్ విజయ పవన్ యాదవ్అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని బొంపల్లి సర్పంచ్ విజయ పవన్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అంతిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు గుడిసె రాములుతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ లబ్ధిదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోసిన్ పాష, గ్రామపంచాయతీ కార్యదర్శి మీనా, డీలర్ నరేందర్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముబేర్, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన చేర్యాల ఏఎంసి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి మరియు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మసూద్,కొన్నే గ్రామంలో వేముల లక్ష్మణ్ గౌడ్,మృతి చెందిన వార్త తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,లక్ష్మణ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.అతని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు.ప్రశాంత్ రెడ్డి వెంట జనగామ మరియు బచ్చన్నపేట మండల నాయకులు,కొన్నే గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



దిర్సంపల్లి లో తీవ్ర విషాదం .....

పాఠశాల సహాయకుడు మృతి

దోమ, ప్రజా ప్రతినిధి, (నవంబర్ 3):దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామానికి చెందిన కె.యాదయ్య హఠాన్మరణం చెందారు. దిర్సంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ (పాఠశాల సహాయకుడు) గా విధులు నిర్వహిస్తున్న యాదయ్య, ఆదివారం ఇంటి వద్ద ఉండగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు.కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.యాదయ్య మృతితో పాఠశాలలో, గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.



చేగుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 03:చేగుంట పోలీస్ స్టేషన్ ను జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఉన్న కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పురోగతి, ఫిర్యాదుల స్వీకరణ, స్టేషన్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు, నేర నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరం స్వీకరించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చేగుంట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, కోర్టు కేసుల్లో సమర్థమైన ఫాలోఅప్ కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ వెంకట్ రాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 03: గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన తూప్రాన్ సమీపంలోని హల్దీ బ్రిడ్జిపై చోటుచేసుకుంది, పోలీసుల వివరాల ప్రకారం చేగుంట పట్టణానికి చెందిన వడ్ల చారి (55) హైదరాబాద్ లో ప్రవేట్ ఆసుపత్రిలో పనిచేసేవాడు, రోజు మాదిరిగా తన ద్విచక్ర వాహనం తో చేగుంట నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా మార్గమధ్యలోని హల్ది బ్రిడ్జి పైన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసినట్లు తెలిపారు



దేవేందర్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తామన్న నూతన కమిటీ సభ్యులు

ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ దేవేందర్ నగర్ డెవలప్మెంటు మరియు వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయనుంది. సొసైటీ అధ్యక్షుడిగా డి.శివ, ఉపాధ్యక్షుడిగా ముహమ్మద్ యాసిన్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా బి.శివ ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా కె.శివ శంకర్, కోశాధికారిగా ముహమ్మద్ ఇసాక్ ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా ఎ.నరేష్, ముహమ్మద్ ఆరిఫ్ లు ఉండగా, ముఖ్య సలహాదారులుగా జి.ఓబుల్ రెడ్డి, యం.డి. ఉమర్ షరీఫ్, కె.రమేష్, యం.డి. సలీం,నర్సింహులు, యం. సోమయ్య, యస్.లక్ష్మణ్, యస్.లక్ష్మీనారాయణ చారి లు వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, దేవేందర్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,వీధి దీపాలు, పారిశుధ్యం వంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుని కృషి చేస్తామని తెలిపారు.కాలనీ వాసులందరినీ కలుపుకుని, ఐక్యంగా ముందుకు వెళ్తామని, ప్రతి ఇంటి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



డిసెంబర్ 15 నుంచి ఆశ వర్కర్ల సమ్మె.. సిఐటియు పిలుపు..

మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల బాల నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాంత లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ.. నాణ్యమైన సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 15 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు, ఆశ వర్కర్లు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొర పెట్టుకున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శ, ఆశ వర్కర్లు బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని గుర్తు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మాజీ మండల నాయకులు కనకచారి, మండల ఆశా వర్కర్స్ కళ్యాణి, కనకవ్వ, లింగేశ్వరి, విజయలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన సర్పంచ్ మద్దెల వనజ స్వామి, మండల విద్యాధికారి గజ్జల కనకరా

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 03: దౌల్తాబాద్ మండలం గొడుగు పల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ రెడ్డి,సర్పంచ్ వనజ స్వామి, మండల విద్యాధికారి గజ్జల కనక రాజు తో కలిసి ఫ్రీ ఫ్రైమరి పాఠశాల ను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, పాఠశాల ఉపాధ్యాయులు మనోజ్, శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ సభ్యులు సట్ట లింగం, నల్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి భాను, శేఖర్ రెడ్డి, నల్ల మల్లేష్, మైపాల్ రెడ్డి,అంగన్వాడి టీచర్స్ రేఖ నాగరాణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

